
రన్ షాడో రన్
MVS
PUBLICATIONS
మధుబాబు

# రన్ షాడో... రన్!

రచన

మధుబాబు

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# రన్ షాడో... రన్!

"యువర్ అటెంక్షన్ ప్లీజ్! బ్రిటన్ నుంచి బయలుదేరిన వైకౌంట్ విమానం యింకో రెండు నిముషాలలో పారిస్ విమానాశ్రయాన్ని సమీపిస్తుంది. విజిటర్స్ అందరూ గాలరీ నంబర్ డబుల్ టూ దగ్గిరికి వెళ్ళవలసిందిగా కోరుకుంటున్నాం!" మృదువుగా వినవచ్చింది ఆ ఎనౌన్స్‌మెంట్.

జేబులో వున్న సిగరెట్ పాకెట్‌ని బయటికి తీయబోతున్నాడు ముర్రే! ఎనౌన్స్‌మెంట్‌ని వినగానే ఆ ప్రయత్నాన్ని విరమించుకొని గాలరీ నెంబర్ డబుల్ టూ వైపు పరుగుతీశాడు.

చెవులు చిల్లులు పడేటట్లు మ్రోతలుచేస్తూ రన్ వే మీద దిగుతున్నది వైకౌంట్ విమానం. ఎంత వద్దని అనుకొన్నా ఆగకుండా అతి వేగంగా కొట్టుకోవటం ప్రారంభించాయి ముర్రే గుండెలు. ఢంకా దెబ్బల మాదిరి అతిని చెవుల్లో మార్మోగుతున్నాయి సైడ్‌విండర్ చేసిన హెచ్చరికలు.

సామాన్యుడు కాదు సైడ్‌విండర్. పారిస్ క్రిమినల్ వరల్డులో ఎవర్ని అడిగినా వెంటనే చెప్తారు అతను ఎటువంటివాడో.

"ముర్రే! ఈరోజు సాయంకాలం ఆరున్నరకు బ్రిటన్ నుంచి వస్తోంది ఒక వైకౌంట్ విమానం. మన గాంగ్‌కి చెడుపు చేసే సీక్రెట్ ఏజెంట్ ఎవరో అందులో ప్రయాణిస్తున్నాట్ట. అతను ఎవరయిందీ మనకు అనవసరం. విమానాశ్రయాన్ని అతను ప్రాణాలతో దాటకూడదు జాగ్రత్త!" ఆరోజు మధ్యాహ్నం ముర్రేని తనగదికి పిలిపించి ఆర్డర్ యిచ్చాడు ఆ సైడ్‌విండర్.

ఆర్డర్‌ని విన్న మరుక్షణం నుంచీ అదరటం ప్రారంభించింది ముర్రే ఎడమకన్ను. ఏదో చెప్పలేని ఆత్రుత అతని అంతరంగాన్ని ఆవరించుకొంది. ఎయిర్ పోర్ట్‌కి బయలుదేరుతుండగా సరిగ్గా నడి రోడ్ మీద, ట్రాఫిక్ మధ్యలో పాడయిపోయింది అతని కారు.

కేసును బుక్ చేయటానికి వచ్చిన పారిస్ పోలీసుల్ని వదిలించుకొని యింకో టాక్సీని ఎక్కేసరికి అతని కనులముందు కనిపించాయి పంచరంగుల నక్షత్రాలు, కాని అంతటితో అంతంకాలేదు అతని ట్రబుల్స్.

ఎయిర్‌పోర్ట్ ఇంకో రెండుమైళ్ళ దూరంలో వుందనగా ఒకేసారి బరస్ట్ అయ్యాయి, అతను ఎక్కిన టాక్సీ వెనుక టైర్లు రెండూ!

సెంటిమెంటల్ ఫూల్ కాదతను. అటువంటి మూఢ నమ్మకాల మీద ఏమంత నమ్మకం లేదతనికి!! ఒకదాని తరువాత ఒకటిగా ఎదురౌతున్న అపశకునాలను గమనించేసరికి కొంచెం కలవరపడక తప్పలేదతనికి, అప్పటికీ ధైర్యాన్ని కోల్పోకుండా ఇంకో టాక్సీని కాచ్ చేసి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు.

ఆరున్నరకు రావాల్సిన విమానం ఆరు గంటల నలభై ఏడు నిముషాలకు వచ్చింది. వచ్చిన విమానంలోనుంచి ముసలీ ముతకా దిగుతున్నారు గాని, సీక్రెట్ ఏజెంట్ జాతికి చెందిన పర్సనాలిటీలు ఏవీ బయటికి రావటంలేదు.

ముఖానికి పట్టిన చెమటల్ని హేండ్ కర్చీఫ్‌తో తుడుచుకుంటూ జేబులోవున్న సిగరెట్ పాకెట్‌ని అందుకున్నాడు ముర్రే. సిగరెట్ వెలిగించుకోబోతుండగా గొంగళి పురుగులు ప్రాకినట్లు జలదరించింది అతని శరీరం. చలిజ్వరం వచ్చినట్లు కంపించటం ప్రారంభించాయి అతని అవయవాలు.

నలుపురంగు టెరీన్ పాంటు, గోల్డెన్ చెక్స్ వున్న వైట్ షర్టు, బూడిదరంగు కోటు, ఆకుపచ్చ రంగు గ్లాసెస్ ధరించివున్న యువకుడు ఒకతను విమానంలో నుంచి దిగుతున్నాడు.

కెవ్వున అరవాలన్న కోరిక అతి ప్రయత్నంమీద అణుచుకున్నాడు ముర్రే. విల్‌పవర్‌నంతా కూడగట్టుకొని గిర్రున వెనుతిరిగి, ఎయిర్‌పోర్ట్ బయటికి పరుగుతీశాడు.

రోడ్ మీదే నిలబడివుంది అంతకు ముందు అతను ఎక్కివచ్చిన టాక్సీ. అతన్ని చూడగానే డోర్‌ని తెరిచి పట్టుకున్నాడు డ్రయివర్.

“పోనీ బ్రదర్... ముందు ఇక్కడి నుంచి అర్జంట్‌గా అవతలికి పోనీ...” కంఠంలోని వణుకును కప్పి పుచ్చుకోటానికి విఫల ప్రయత్నం చేస్తూ ఆదేశించాడు ముర్రే.

అరగంట తరువాత సెంట్రల్ పారిస్‌లో అడుగు పెట్టింది ఆ టాక్సీ. ఒక కార్నర్‌లో దాన్ని వదిలేసి కాలినడకన మరో నాలుగుమైళ్ళ దూరం ప్రయాణించాడు ముర్రే. తనను ఎవరూ అనుసరించడం లేదని నిశ్చయపరుచుకొని, యింకో టాక్సీని ఎక్కాడు. ఎనిమిది గంటల ప్రాంతంలో ఆగిందది సైడ్‌విండర్ భవనం ముందు.

డ్రాయింగ్ రూమ్‌లోనే కూర్చుని వున్నాడు సైడ్‌విండర్. పాలిపోయిన ముఖంతో పదిహేను లంఖణాలు చేసినవాడిలా నీరసంగా వస్తున్న ముర్రేని చూడగానే, “వాట్ హేపన్డ్ ముర్రే? ఏమయింది కాయా, పండా!” అని ప్రశ్నించాడు.

శరీరంలో మిగిలివున్న ధైర్యాన్నంతా కూడగట్టుకున్నాడు ముర్రే.

"బాస్... బ్రిటన్ నుంచి వచ్చింది ఎవరో కాదు... ఇంటర్‌పోల్ స్టార్ ఏజెంట్ షాడో. కైరోలో సమావేశం కావటానికి ప్రయత్నించిన అరబ్ క్రిమినల్ గాంగ్‌లు అన్నిటినీ వరుసపెట్టి తలలు నరికిన కసాయి మనిషి" అన్నాడు తడిని కోల్పోయిన పెదవుల్ని నాలుకతో తడుపుకొంటూ.

కనులు ఎర్రచేస్తూ లేచి నిలబడ్డాడు సైడ్‌విండర్.

"వచ్చిన మనిషి ఎవరయిందీ నాకు అనవసరం ముర్రే... నేను చెప్పిన పనిని ఏం చేశావ్??" అని ప్రశ్నించాడు మూడు అడుగులు ముందుకు వేసి.

"బాస్... కొమ్ములు తిరిగిన కిల్లర్స్ గాంగ్ వస్తాదులకే కొరుకుడుపడని కొండరాయి ఆ షాడో జేబులు కొట్టుకుని బ్రతికేవాణ్ని నాకు ఎలా సాధ్యపడుతుంది?"

ఫట్ మని శబ్దంచేస్తూ ముర్రే నోటిమీద పడింది ఒక దెబ్బ.

"చెప్పిన పనిని పూర్తి చేయకుండా, వట్టి చేతులతో తిరిగిరావటమే కాకుండా, నాకే చెప్తున్నావా నీతులు?" పళ్ళు కొరుకుతూ అన్నాడు సైడ్‌విండర్.

"బాస్... నీతులు కావు నేను చెప్పేవి... షాడో సంగతి మీకు తెలియదు. దారినపోయే భూతాన్ని దయచేసి ఆహ్వానించకండి మన గాంగ్ దగ్గిరికి... వదిలేయండి బాస్... ఆ షాడోని గాంగ్‌కి దూరంగా వుంచండి" చేతులు జోడిస్తూ దీనంగా అన్నాడు ముర్రే.

ఆవేశంతో తన వంటిని తనే మరిచిపోయాడు సైడ్‌విండర్. చేతికి అందిన టీపాయ్‌ని ఎత్తి లాగిపెట్టికొట్టాడు ముర్రే తలమీద.

బాధగా మూలుగుతూ నేలకు జారిపోయాడు సైడ్‌విండర్. నల్లటి సిల్కు పరుదాలేవో తన మెదడును ఆవరించుకున్నట్లు అనుభూతి చెందుతూ స్పృహతప్పి తలవాల్చేశాడు.

“ఎవర్రా అక్కడ?” ఉరుములాంటి కంఠంతో అరిచాడు సైడ్‌విండర్.

ప్రక్క గదిలోనే వున్నారు అతని అనుచరులు పది మంది. అతని అరుపును వినగానే పరుగు పరుగున వచ్చి, వినయంగా చేతులు కొట్టుకొని నిలబడ్డాడు.

“టెర్రీ ఎక్కడ వున్నాడో చూడండి. వీడిని తీసుకుపోయి మన గోడౌన్‌లో పడేయండి...” వళ్ళు తెలియని ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకోవటానికి ప్రయత్నిస్తూ ఆర్డర్ యిచ్చాడు సైడ్‌విండర్.

ముర్రే కాళ్ళు పట్టుకొన్నాడొక అనుచరుడు చేతులు పట్టుకొన్నాడు మరొకడు. మరో యిద్దర్ని సాయం తీసుకొని అక్కడినుంచి అవతలకు మోసుకుపోయారు.

ప్రక్క గదిలోనేవున్న టెలిఫోన్ దగ్గిరికి పరుగెత్తారు మిగిలినవారందరూ... అరగంట తరువాత ముందుగా అడుగులువేస్తూ వచ్చి సైడ్ విండర్‌కి శాల్యూట్ చేశాడు టెర్రీ.

“టెర్రీ... బ్రిటన్ నుంచి వచ్చి వైకౌంట్ విమానంలో షాడో అనే ఇంటర్‌పోల్ ఏజెంట్‌ని చూశాడు ముర్రే. ఆ షాడో ఎవరో, ఎటువంటివాడో వెంటనే తెలుసుకో. వీలు పడిన మరుక్షణం మన మార్గం నుంచి తొలగించే ప్రయత్నం చేయి...” తను త్రాగే బ్రాందీబాటిల్‌ని తన చేతులతోనే టెర్రీకి అందిస్తూ అన్నాడు సైడ్‌విండర్.

సామాన్యమైన విషయం కాదది. ఎంతో సన్నిహితంగా సంచరించేవారికే లభ్యమవుతుంది ఆ గౌరవం.

గర్వంతో మరో రెండు అంగుళాలు విస్తరించింది టెర్రీ వక్షస్థలం. “డోంట్ వర్రీబాస్... రేపు ఈపాటికల్లా పారిస్ డ్రయినేజి కాలువలోకి ప్రయాణం కడతాడు ఆ షాడో ఇక ఈ విషయాన్ని గురించి మీరు మరిచిపొండి” అంటూ శలవుతీసుకున్నాడు.

ప్రక్కగదిలోవున్న అనుచరులను పిలిచి అతనికి సాయంగా పొమ్మని ఆదేశించాడు సైడ్‌విండర్.

***

రాత్రి పదిగంటలు అవుతుండగా, ట్వీడిట్ బార్ కమ్ రెస్టారెంట్‌లో అడుగుపెట్టాడు టెర్రీ. వచ్చేపోయే కస్టమర్స్‌తో విపరీతమైన రద్దీగా వున్నదది.

ముఖద్వారానికి దగ్గిర్లోవున్న ఒక టేబిల్ ఖాళీఅయ్యేదాకా వెయిట్ చేశాడతను. ఖాళీ అవగానే పోయి ఒక చైర్లో కూర్చున్నాడు.

బార్ లోవున్న వారందర్నీ పట్టిపట్టి చూస్తున్నారు అతని సహచరులు. ఒక మూలగావున్న టేబిల్ వైపు చూసి, చిన్నగా విజిల్ వేశాడు వారిలో ఒకతను.

బ్లాక్ పాంటు, బూడిదరంగు కోటు ధరించిన యువకుడు ఆక్రమించుకొని వున్నాడు ఆ టేబిల్‌ని. వెయిటర్ తీసుకు వచ్చిన విస్కీగ్లాసును చేతులతో తిప్పుతూ జ్యూక్ బాక్స్ లోనుంచి వినవస్తున్న మ్యూజిక్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=1853

* * *

**Read other books of Madhu Babu @**

http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20